రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## సిఎంను కలిసిన ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత



**షాద్‌నగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డిని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత సోమిరెడ్డి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర పర్యటన సందర్భంగా ఆయన బయల్దేరుతున్న క్రమంలో అంతకు ముందు సోమిరెడ్డి నరేం దర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు బి.రామకృష్ణారెడ్డి, కె. రాఘవేందర్ రెడ్డి తదితరులతో పాటు కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహానికి సంబంధించి ముఖ్యమంత్రిని న్యాయవాది రామకృష్ణ ఆహ్వానించినట్లు సోమిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మరికొన్ని విషయాలు చర్చించడం జరిగిందని పేర్కొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త** శామీర్‌పేటలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కుటుంబాల వివరాల సేకరణను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. శనివారం శామీర్‌పేట మండల కేంద్రంలోని వార్డుల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే వివరాల సేకరణలో ఎలాంటి తప్పులు లేకుండ నమోదు చేయాలని, సర్వే ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపర్చాలని ఆయన ఎన్నుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి

**వికారాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు శనివారం స్థానిక బ్లాక్ గ్రౌండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జిల్లా మహిళ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి బి. క్రిష్ణవేణి హాజరై క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులందరికీ జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని చెప్పటంతో పాటు వారిలో ఉన్న ఆత్మస్థైర్యా నికి ఇలాంటి ఆట పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాం గులకు అన్ని విధాలుగా సహాయం చేయడం జరుగుతుందని, దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించే ప్రోత్సాహకాలు న్యాయబద్ధంగా అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులను జూనియర్స్ (10-16 సంవత్సరాలు), సీనియర్స్ (17-54 సంవత్సరాలు) రెండు విభాగాలుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. షాట్ పుట్, రన్నింగ్, చెస్, క్యారమ్స్, మొదలైన ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఆటల పోటీలకు వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ కాంతారావు, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రజిత, సీనియర్ అసిస్టెంట్స్ జహీరుద్దీన్, రాములు, సంగమేశ్వర్, ఎఫ్ఆర్ఓ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్స్ ఆశాలత, సురేష్ నాయక్, శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి : కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, జిల్లా లో గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్.పి.రవీందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖ అధికారులు, పరిశీల కులు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 17,18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్-3 పరీక్షల కొరకు జిల్లాలోని 31 కేంద్రాలు, వికారాబాద్‌లో 14, కేంద్రాలు, తాండూర్ 11 కేంద్రాలు, పూడూర్ ఒక సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, వికలాంగుల కొరకు 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. 17వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటాయని, పరీక్ష కేందాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్టీసీ అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాలని, అభ్యర్థులను మొదటి పేపర్‌కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమ తించడం జరుగుతుందని, 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. రెండవ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఈ పేపర్‌కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. మీడియాకు ఎట్టి పరిస్టితుల్లో పరిక్ష కేంద్రాలలో అనుమతించరాదని స్పష్టం చేశారు. ఉదయం అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని తెలిపారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వాసు చంద్ర, అబ్సర్వర్ డాక్టర్.శ్రీధర్, రీజియన్ కో-ఆర్డినేటర్ డాక్టర్. నరేందర్ రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్




మున్సిపాలిటీ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా ఎంపి ఈటల రాజేందర్

**కీసర, నవంబరు16, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లోని 20 వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టడానికి 7 కోట్ల 8 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చింతల సరిత, ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తిరుమంగల లక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత ఆంజనేయులు, కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి, కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ సభ్యులు, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా, మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పూడూర్ గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం

## ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి : కలెక్టర్

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త :** సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవం తంగా చేపట్టాలని, సర్వే చేసి పూరించిన ప్రొఫార్మాలను సురక్షితంగా భద్రపర్చాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మేడ్చల్ మండలంలోని పూడూర్, రాజబొల్లారం గ్రామాల్లో ఎన్యూమరేటర్లు చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లినప్పుడు వివరాలను క్షున్నంగా అడిగి ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేసి ఫారాలను పూరించాలని సూచించారు. సర్వే చేసిన ఫారాలను ఏ రోజుకారోజు ట్రంకు పెట్టెలో పెట్టి గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయలో భద్రపర్చాలని ఆదేశించారు. భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఎన్యూమరేటర్ల నమోదు పక్రియ పూర్తి చేసిన వెంటనే ఆపరేటర్లతో వివరాలను కంప్యూటర్లల్లో అప్‌లోడ్ చేయించాలని అధికారులకు సూచించారు. అప్‌లోడ్ సయమంలో ఆపరేటర్ల ద్వారా తప్పులు జరుగకుండా ఎన్యూమరేటర్లు దగ్గరుండి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. సర్వే చేసిన ఫారాలను సూపర్‌వైజర్లు, నోడల్ అధికారులు పరిశీలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహసీల్దార్ శైలజ, ఎండిపిఓ వసంత లక్ష్మీ, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

### బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్



రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడు సురేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు తదితరులు

**షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 16, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలు అన్ని ఏకమై ఐక్యతను చాటుకుంటేనే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, లేదంటే బీసీల మనుగడనే ప్రశ్నార్థకమవుతుందని బీసీ మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో బీసీ మహాసభ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ తదతరులు శాలువతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొదటగా రాష్ట్ర కమిటీ పరిధిలలోని మహిళ, ప్రచార విభాగాలకు, రంగారెడ్డి జిల్లా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీ రాజ్యాధికారం సాధించడానికి కులాల మధ్య ఏకాభిప్రారం తీసుకురావడం ఎంతో అవసరమని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజికంగా బీసీలు ఎదగాలనే లక్ష్యంతోనే బీసీ మహాసభ పనిచేస్తుందని, అందుకు ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. వృత్తుల ఆధారంగా ఏర్పాడిన కులాల వల్లే సమాజానికి నాగరికత నేర్పడం జరిగిందని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటే అగ్రవర్ణాల కబందహస్తాల నుంచి విముక్తి లభిస్తుందని, రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాడిన కమిటీల సభ్యులు బీసీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలం, తాలూకా, జిల్లా కమిటీలు వేసి బీసీ మహసభను విస్తృతం చేయనున్నట్లు ఆయన వివరించారు.

### నూతన కమిటీల ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులుగా గంగాపురం సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఇటీవలే ఎన్నుకోబడ్డ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా క్యాసెట్ శ్రీనివాస్, జిల్లా యువత విభాగం అధ్యక్షులుగా శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షులుగా మంగ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సంపంగి శ్రీశైలం, కార్యదర్శిగా మహేష్ గౌడ్, కోశాధికారిగా శ్రీనివాసచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పి.లలిత, జిల్లా ప్రచార కార్యదర్శిగా క్యాత్రమోని మల్లేష్‌లను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు వలికే ఆంజనేయులు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు కూతల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఉచిత శిక్షణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ దువారా విదేశాల్లో ఉన్న విద్యనభ్యసించాలనుకునే మైనార్టీ విద్యార్థులకు ఐఈఎల్‌టీఎస్, జీఆర్ఈ, టోఫెల్ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె. నవీన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హత గల మైనార్టీ (ముస్లీం, జైన్, పర్సిస్, సిఖ్) అభ్యర్థులు తమ దరఖాస్తులను 18.11.2024 నుండి 30.11.2024 వరకు సాయంత్రం 5 గంటల లోపు అన్ని జిరాక్స్ కాపీలు(ఎస్ఎస్‌సి, డిగ్రీ), ఆధార్ జిరాక్స్, పాస్‌ఫోటోతో పాటు తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, 3వ అంతస్తులోని జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రీ అబ్దుస్, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 23236112.040 అన్ని పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలన్నారు.

# జిల్లా అభివృద్ధికి కృషిచేద్దాం

### చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషిచేద్దామని దిశ కమిటీ చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం సమీకృత జిల్లా సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాకు అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, వనరులు ఉన్నందున జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీల లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లులేని పాఠశాలలను గుర్తించి వెంటనే మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను విద్యార్థులు వినియోగించేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని బస్తీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జిల్లాలో కిడ్నీ వ్యాధిగ్రస్తులను డయాలసిస్ పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా, రాష్ట్ర రాజధానికి సమీపాన ఉన్నందున కూరగాయలకు మంచి డిమాండ్, మార్కెట్ ఉందని అందువలన ప్రత్యామ్నాయంగా రైతులు కూరగాయలు, పండ్లు పండించే విధంగా రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించుకోవాలని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని, రక్తహీనతలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారిని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని ఉపాధి కల్పనాధికారిని ఆదేశించారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. సమావేశంలో భాగంగా పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, ఉపాధి హామీ, విద్యుత్, మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భజలాలు, సీపీఓ, గిరిజన సంక్షేమ శాఖ, వివిధ శాఖలకు సంబంధించి తదితర అంశాలపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత, హెచ్.ఎమ్. డబ్ల్యూ, డిసి, ఈ.డి మయంక, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు.



## లగచర్ల ఘటనపై విచారణ వేగవంతం

### మరోసారి వికారాబాద్‌ను సందర్శించిన అడిషనల్ డిజి భగవత్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** లగచర్ల ఘటనపై విచారణ వేగమంతంగా సాగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి నియమించిన విచారణాధికారి అడిషనల్ ఐజీ మహేష్ భగవత్ మరోసారి విచారణకు వచ్చారు. శుక్రవారం కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసులలో వేర్వేరుగా విచారణ జరిపారు. దుద్యాల మండలంలో ప్రజాభిప్రాయసేకరణకు వచ్చిన కలెక్టర్ ప్రతీక్‌జైన్ బృందంపై లగచర్లలో దాడి జరిగిన సంఘటన తెలిసిందే. ఈ కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మరో 21 మందిని పోలీసులు అరెస్టు చేయడం విధితమే. కేసులో 47 మంది ఉండగా మిగిలిన వారు పరారీలో ఉన్నారు. దాడికి గల కారణాలు, మూడు రోజుల క్రితమే ఇక్కడకు వచ్చిన అడిషనల్ ఐజీ మహేష్ భగవత్ దాడికి గల కారణాలను, దాని వెనక ఉన్న వ్యక్తుల గురించి వివరాలు సేకరించినట్లు సమాచారం. పోలీసు, ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచి విభాగాల అధికారులతో వేర్వేరుగా మాట్లాడినట్లు తెలిసింది. శనివారం కలెక్టరేట్‌లో భేటీ అయిన భగవత్ మధ్యాహ్నం ఎస్పీ ఆఫీసులో ఆయా విభాగాల వారిని వేర్వేరుగా సుదీర్ఘంగా విచారించారు. సాయంత్రం ఆయన తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, డీజీపీ చాలా సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది. ఐఏఎస్ అధికారుల సంఘం కూడా దాడి ఘటనపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ దాడిని సవా లుగా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు విచారణను వేగమంతంగా నిర్వహిం చడం గమనార్హం. నివేదికలు కూడా యుద్ధ ప్రాతిపదికన ఇవ్వను న్నట్లు సమాచారం. మరోవైపు జిల్లా పోలీసుల్లో కూడా గుబులు మొదలైంది. ఎవరికి ఉద్వాసన కల్పిస్తారోనని అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసిం ది. ముగ్గురు కీలకమైన అధికారులపై వేటు పడవచ్చని స్థానికంగా చర్చోప చర్చలు జరుగుతున్నాయి.

## మెడికల్ హబ్‌గా మారనున్న కొడంగల్

**కొడంగల్, నవంబర్ 16ప్రభాతవార్త** మెడికల్ హబ్‌గా కొడంగల్ మారనుంది. అందులో భాగంగానే వైద్య, నర్సింగ్, పారామెడికల్ కళాశాలలు మంజూరీ అయ్యాయి. ఇప్పటికే భవనాల నిర్మాణానికి స్థల సేకరణ, టెండర్లు పూర్తి కావడం జరిగింది. అయితే నర్సింగ్ కాలేజీకి అడ్మిషన్‌లు జరుగడంతో ఇటీవలే జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నర్సింగ్ కళాశాల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొడంగల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నర్సింగ్ కళాశాల నిర్వహణకు సంభందించిన ఏర్పాట్లను శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల నిర్వహణకు గాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తెలిపారు.

# లగచర్లలో పోలీస్ ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**బొంరాస్‌పేట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ప్రజలకు స్వేచ్ఛయుత వాతావరణం కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. దుద్యాల్ మండలం, లగచర్ల ఘటనపై నేడు సిపిఎం బృందం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లగచర్ల గ్రామ రైతు కుటుంబాల ు పరమర్శించడానికి వెళ్లిన సిపిఎం నాయకుల ు పోలీస్ లు లగచర్ల గేటు దగ్గర అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రిందట ఫార్మ కంపెనీ భూ సేకరణ కోసం ప్రజాభిప్రయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ మరియు మిగతాధికారులపై జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వనీదే అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల ఈ ఘటన జరిగిందని అన్నారు. కనీసం గ్రామం లోనికి వెళ్లి జైలుకు వెళ్లిన రైతు కుటుంబాల ు పరమర్శించడానికి కూడా వెళ్లానివ్వకపోవడం, కలవనివ్వక పోవడం నాయకులు, ప్రజల ప్రాథమిక హక్కుల ు హరించడమే అన్నారు. ఈ అంక్షాల ు వెంటనే ఎత్తివేయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగం బద్ధంగా ప్రజలకున్న జీవించే హక్కులో భాగంగా ప్రజల ు స్వేచ్ఛగా తీరుగా నిచ్చే హక్కు ు ప్రభుత్వం కాపాడాలన్నారు. ఇప్పటికైనా గ్రామంలో స్వేచ్ఛ వాతావరణం వెంటనే కల్పించాలని, ప్రజలు రైతులు భయభ్రాంతులకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష బీఆర్ఎస్ కు రాజకీ విభేదాలు ఉంటే లకచర్ల రైతుల సమస్య ు ముందు పెట్టుకొని రాజకీయ కక్ష సాధింపులు చేయడం తగదన్నారు. అలాంటి కక్ష సాధింపులు మరో సందర్భంలో చూసుకోవాలని అన్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ ు, గిరిజ ుల హక్కుల ు, గిరిజ ుల జీవించే హక్కుల ు ఈ ప్రభుత్వం హరిస్తుందన్నారు. గ్రామంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణం నేటికీ లేదు. వెంటనే స్వేచ్ఛయుత వాతావరణం కల్పించాలి. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రేపు జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కు ప్రభుత్వం పై పిర్యాదు చేస్తామన్నారు. గత ఆరు నెలల ుండి లగచర్ల, హకింపేట్, పోలేపల్లి పులిచర్ల గుంట, రోటిబండ తండా రైతులు మాకు ఫార్మవద్దు అని అనేక రూపాలలో పోరాటాలు నిర్వహిస్తున్నారు. భూములు కోల్పోతున్న రైతుల ు సంఘటితం చేసి ప్రజాస్వామ్యయుతంగా భవిష్యత్తులో పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ గ్రామాల రైతులు ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆనంతయ్య, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంది
### -ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌లు


బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో నిర్వహించిన ఎఫ్‌డిసి కార్యక్రమంలో సర్టిఫికెట్లు ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా అధ్యాపకుల్లో సబ్జెక్టుపై మరింత అవగాహన పెంచుకునే అవకాశం కలుగుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో ఐదు రోజుల పాటు నిర్వహించిన 'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎఫ్‌డిసి) కింద అధ్యాపకులకు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ముగిసింది. కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న సామర్థ్యాలను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జయవెంకటేశ్వర ఆధునికరించిన పద్దతులు టీచింగ్ మెథడాలజీలో ఉన్న ప్రాధాన్యతలను వివరించారు. రెండవ రోజు ఉస్మానియా వర్సిటీ ప్రొఫెసర్ ప్యాట్రిక్ మార్క్స్ మాస్, ఓపెన్ అన్లైన్ కోర్సులకు సంబంధించి స్వయం కోర్సుల ప్రాముఖ్యతలను వివరించారు. మూడవ రోజుల భవన్స్ కళాశాల కామర్స్ విభాగాధిపతితి ఎల్ఎస్.కమల మాట్లాడుతూ ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమంలో కంటెంట్ పరిజ్ఞానం టీచింగ్ అండ్ లెర్నింగ్ స్కిల్స్‌ను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అధ్యాపకులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. నాల్గవ రోజు జరిగిన కార్యక్రమంలో ఉస్మానియా వర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ఇంద్రకంటి శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి
### -ఎమ్మెల్యే ముఠాగోపాల్


పనులను ప్రారంభించిన దృశ్యం

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని ఎస్సార్టీ కాలనీ ప్రాంతంలో రూ.5.80లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌బోర్డు డీజీఎం మోహన్‌రాజ్, ఏఈ శివసాయి. బిఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి సురేందర్, నేతలు నేతా శ్రీను, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎనర్జీ సెక్రటరీని కలిసిన పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బృందం


సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాతో ప్రెసిడెంట్ రత్నాకర్‌రావు, సెక్రటరీ జరల్ సదానందం తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రత్నాకర్ రావు, సదానందంల ఆధ్వర్యంలోని కార్యవర్గ బృందం శనివారం ఎనర్జీ సెక్రటరీ,జెన్కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానియాను కలిసారు. విద్యుత్ సౌధలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులను సందీప్ కుమార్ సుల్తానియా అభినందించారు. సంస్థ మనుగడ కోసం పనిచేయాలని, అన్నిరకాల వినియోగదారులకు 24గంటల నిరంతర విద్యుత్ అందించాలని కోరగా అందుకు అనుగుణంగా పనిచేస్తామని అసోసియేషన్ నాయకులు తెలిపారు. సిఎండీని కలిసిన వారిలో అసోసియేట్ ప్రెసిడెంట్ జనప్రియ, అడిషనల్ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, కిరణ్, సత్యనారాయణ రాజు, విద్య సాగర్,కిషోర్,రమేష్,శ్రీనివాస్‌రెడ్డి, చిత్తరంజన్, వెంకటేష్, సురేష్ కుమార్, సురేష్ బాబు మరియు లక్ష్మి ప్రసాద్ వున్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం
### -ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్


బల్మూరి వెంకట్‌ను గొంగడితో సన్మానిస్తున్న డైరెక్టర్ శివాజీ కురుమ, బిసినేత కనకాల శ్యాంకురుమ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఇటీవల హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన కనకాల శివాజీ కురుమ తన కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్సీ వెంకట్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు తప్పకుండా గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ తదితరులు పాల్గొన్నారు

## మానవతావాది భూధాన్‌నేత వినోభాభావే : గున్నా రాజేందర్‌రెడ్డి


వినోభాభావే చిత్రపటానికి పుష్పాంజలితో ఘన నివాళులర్పిస్తున్న రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్ తదితరులు

**నాంపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భూధాన్ ఉద్యమ నాయకుడు వినోభాభావే దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి భూస్వాముల నుండి సేకరించిన 46లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన గొప్ప మానవతావాదని రాష్ట్ర గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో కనీసం గజం భూమి కూడా లేనివారి దుర్భర బతుకులు చూసి ఎంతగానో చలించిపోయిన ఆయన దేశంలోని అనేక రాష్ట్రాల్లో తన భూధాన ఉద్యమం ద్వారా సంపన్న రైతులు స్వచ్ఛందంగా సేకరించిన సాగుభూములను అక్కడికక్కడే కుల మత ప్రాంతాలకు అతీతంగా పేదలకు ఉచితం పంపిణీచేసిన గొప్ప సాంఘిక ఉద్యమకారుడని కొనియాడారు. వినోభాభావే వర్ధంతిని పురస్కరించుకొని నాంపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు గిరిధర్‌గౌడ్, శ్రీకాంత్, చైతన్యరెడ్డి, సౌజన్య, రాజేశ్ తదితరులతో కలిసి వినోభాభావే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ఆనాడు నల్గొండ జిల్లాలో నిర్వహించిన పాదయాత్రలో పోచంపల్లిలో భూమిలేని పేదలు తాము బతకడానికి సాగుభూములు కావాలని భావేను వేడుకున్నారని, తక్షణమే స్పందించిన భూస్వామి రామ చంద్రారెడ్డి తన వందెకరాల భూమిని దానంగా వినోభాభావేకి ఇవ్వగా ఆభూమిని పేదలకు పంచిపెట్టారని రాజేందర్‌రెడ్డి విశదీకరించారు.

## చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు : తహసీల్దార్ చంద్రశేఖర్


కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్

**చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :** బాలికలు కష్టపడి చదువుకుంటే ఉన్నత రంగాలలో రాణిస్తారని బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని బాలికలు ఎన్ని అడ్డంకులు వచ్చిన భయ పడకుండ కష్టపడి చదవుకుని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన కోరారు.బాలల వారోత్సవాలు సందర్భంగా శనివారం సాయంత్రం దూద్‌బౌలిలోని అశ్రిత హోంలో జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్రిత్ హోంలోని అర్హులైన బాలికలకు సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని,అశ్రిత్ హోమ్‌కు అన్ని విధాల సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.ఇంటర్మీడియట్,పదోతరగతి పరీక్షలలో ప్రతిభ కనపరిచని బాలికలకు ఆయన హుమతులు ప్రధానంచేశారు.హోమ్ తరువున తహసీల్దార్ చంద్రశేఖర్‌ను శాలువ కప్పి సన్మానించారు. కామాటిపుర పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. బాలికలకు వేధింపులు ఉంటే భయపడ కుండ 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలియజేశారు.బాలల వారోత్సవాలు సందర్భంగా అశ్రిత్ హోమ్‌కు చెందిన బాలికలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత కబీర్,స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి కుమార్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి. పర్వతాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజులు చెల్లించాలని "మహా ర్యాలీ"
### విద్యార్థులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సి పోయి - ఆటంకం కలిగిస్తుంది : ఆర్.కృష్ణయ్య


రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య

**కుషాయిగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త:** కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ విద్యను పొందలేక రోడ్లమీద ర్యాలీలు చేస్తున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించకపోవడం దారుణమని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల 75 వేల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు చెల్లించని కారణంగా విద్యార్థులు రోడ్డున పడిన దుస్థితిని పురస్కరించుకొని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా నుండి ప్రారంభించిన వేలాదిమంది విద్యార్థుల నిరసన ర్యాలీలో కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిధుల విడుదలకు అడ్డుకట్ట వేస్తూ గాలిలో దీపంలగా విద్యార్థుల చదువులు మారాయని. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించివిద్యార్థుల స్కాలర్‌షిప్ బిల్లులు చెల్లించరా! అని ఆయన ప్రశ్నించారు. ఇదేమి న్యాయం ఇదేమి ప్రభుత్వం అంటూ నినాదాలు ఇస్తూ విద్యార్థులు మహార్యాలీ ప్రదర్శన జరిపారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్‌షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్కరూపాయి స్కాలర్‌షిప్‌లకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు.విద్యార్థులకు పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని బిసి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ , భూపేష్ సాగర్, మనోజ్, వెంకన్న గౌడ్, అంజి, సతీశ్, అనంతయ్య, రాజేందర్, చంద్రశేఖర్, హరీష్, నిఖిల్, అరవింద్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలు చెడును జయించాలి


ఆర్థికసహాయం పొందిన పిల్లలతో జీవన్‌లాల్, ఉమాకార్తిక్, నరేన్, చక్రవర్తి తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 16 ప్రభాతవార్త :** నేటి ప్రపంచంలో చెడు అనేది సర్వసాధారణమై పోయిందని, ఒంటరి మహిళలు ముఖ్యంగా చెడును సమర్ధవంతంగా జయించి నిర్భయంగా ముందుకు వెళ్లిననాడే తమ, తమ పిల్లల భవిష్యత్తుకు, జీవితాలకు మంచి సార్థకత ఏర్పడుతుందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఉద్బోదించారు. లోకంలో చెడు అనేది ఎప్పటినుండో ఉందని, త్రేతా యుగంలో రావణుడు.... ద్వాపరయుగంలో నరకాసురుడు, ఈ కలికాలం మానవమృగాలను చూస్తేనే ఉన్నామన్నారు. ప్రతీయుగం, ఇళ్లల్లో చెడ్డవాళ్లు ఉన్నా చెడ్డకు దూరంగా మంచిని చేస్తూ.... పాటిస్తూ .... ఆలోచిస్తూ మంచి చేయడం కోసం ఒంటరి మహిళల పిల్లలంతా ఆలోచించేటట్టు, ఆచరించేటట్టు కృషిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంతో కష్ట తప్పదుకాక కానీ జీవితంలో పిల్లలు మంచివాళ్లై భవిష్యత్తు పరిమళిస్తుందని రమణాచారి తెలిపారు. నేడు ఆర్థిక సహకారం పొందుతున్న పిల్లలకు శుభాశీస్సులు తెలుపుతూ వారి జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతాయని ఆకాంక్షించారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్.జె ఇన్స్పిరేషన్ హాండ్స్ అధ్యక్షురాలు ఉమాకార్తిక్‌ను అభినందిస్తూ మీ ఆలోచన, దీక్ష, పటిమవల్ల పిల్లలకు మేలుజరుగుతుందని, మున్ముందు మరింతమంది ఇలాంటి పిల్లలు బాగుపడతారని సంస్థకు కూడా అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, ఆర్.జె ఇన్స్పిరేషన్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ ఛైర్‌పర్సన్ ఉమా కార్తిక్ నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఇన్‌కంటాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ లవిదియా, నరేన్ వనపర్తి తదితరులతో కలిసి ఆర్థిక సహాయంగా ఒంటరి మహిళలకు, పిల్లలకు చేయూత.... చెక్కుల పంపిణీ కావించి వారు అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని దీవించారు. ఇన్‌కంటాక్స్ కమిషనర్ జీవనలాల్ ఒంటిరి మహిళల పిల్లలు తల్లి మాట జవదాటకుండా ముందుకుసాగాలని, కష్టపడి మంచి పేరుప్రఖ్యాతులు సాధించాలని సూచిస్తూ ఆడసింహం ఎలా వేటాడి తమపిల్లలను పోషించి పెద్దచేస్తాయో అలాగే పాటుపడుతున్న ఒంటరి మహిళలు ఆడ సింహాలని అభివర్ణించి అభినందించారు.

## వ్యవసాయ అధికారులకు ప్రమోషన్‌లు కల్పించాలి
### -తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ కృపాకర్ రెడ్డి


ప్రసంగిస్తున్న తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బి.కృపాకర్ రెడ్డి

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్‌లు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బి.కృపాకర్‌రెడ్డి బి.కృపాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని కేడర్స్‌లో సీనియార్టీ ప్రకారం జాబితాను తయారు చేయాలని, ప్రతి వ్యవసాయ అధికారికి వాహనంతో పాటు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అధికారులకు ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు. వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బదిలీలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు వ్యవసాయదారుల వద్దకు, పొలాల వద్దకు వెళ్లి సలహాలు ఇవ్వడానికి నిరంతరం పర్యటనలు చేయాల్సి ఉన్నా వాహనసౌకర్యం కాని, వాహనాలకు ఖర్చులు ఇవ్వకపోవడం వల్ల సొంతంగా ఖర్చు పెట్టుకుని తిరగాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వ్యవసాయ రంగానికి, వ్యవసాయదారులకు సేవలందిస్తున్న వ్యవసాయ అధికారులకు పదోన్నతులు, సరైన సౌకర్యాలు కల్పించినట్లయితే రైతులకు మరింత మెరుగైన సేవలందించడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వైద్యనాథ్, జి.కృపాకర్‌రెడ్డి, అసొసియేట్ ప్రెసిడెంట్ కాంతారావు, ఉపాధ్యక్షుడు శివధర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అనూరాధ, కోశాధికారి రవీందర్‌రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శి మహేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మానస తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఆది,సోమవారాల్లో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజన్ ఏడీఈ ఒప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్,ఎబి స్విచ్చెస్, ట్రీకటింగ్ వర్క్స్ కారణంగా రెండురోజులపాటు మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు.ఎర్రమంజిల్ సబ్‌స్టేషన్ పరిధిలోని రెడ్‌రోజ్ ఫీడర్, పరిధిలోని సంగీత్‌నగర్, కపాడియా లైన్, సివిల్ సప్లైగల్లీ, ఎర్రమంజిల్ మెయిన్‌రోడ్‌లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఆది, సోమ వారాల్లో విద్యుత్ నిలిపివేయనున్నారు. అలాగే ఐసీ క్వార్టర్స్ ఫీడర్ పరిధిలోని ఎర్రమంజిల్ కాలనీ, రవీంద్రనికేతన్ స్కూల్, ఆర్అండ్‌బి ఏరియా, హెరిటేజ్ లైన్,నిమ్స్ మెయిన్‌రోడ్‌లో మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు రెండురోజులపాటు కొనసాగనుంది. అలాగే ఎగ్జిబిషన్ సబ్‌స్టేషన్ పరిధిలో పరిధిలోని జగదీష్‌మార్కెట్ ఫీడర్‌పరిధిలో గల జగదీష్‌మార్కెట్, బాషా మజిల్, కరీంబాద్ కాలనీ, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రాంతాల్లో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆది, సోమ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.అలాగే నిజాం కాలేజ్ సబ్‌స్టేషన్ లిటిల్ ఫ్లవర్ ఫీడర్ పరిధిలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఏరియా, లక్ష్మీ టాకీస్, మహేష్ నగర్, మెడ్విన్ హాస్పిటల్, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్, డిసిబి బ్యాంక్ ఏరియాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే ఎగ్జిబిషన్ సబ్‌స్టేషన్ పరిధిలోని కలెక్టర్ ఆఫీస్, చంద్రవిహార్, కేర్, ఏసిబి ఆఫీస్, సియాసత్ ప్రెస్ ఆఫీస్, డిఏకె సదన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నఉంచి సాయంత్రం 5గంటలవరకు ఆది,సోమ వారాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది.

### తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి


ప్రసంగిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇళ్ళ స్థలాలను ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారఉల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు రూ.25 వేల పెన్షన్‌తో పాటు హెల్త్‌కార్డులు, గుర్తింపుకార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ వైస్‌చైర్మన్ బత్తుల సోమయ్య, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్‌రాంరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గడ్డం రాజేష్, గంటా రామ్ చందర్, జనార్దన్, వెంకటేశ్వర్లు, అన్వర్‌పటేల్, స్వరూప,సునీత తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా మహా అన్నకూట్ మహోత్సవాలు


పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహాంకాళేశ్వర దేవాలయంలో జరిగిన మహా అన్నకూట్ మహోత్సవాలలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

**చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహాంకాళేశ్వర దేవాలయంలో మహా అన్న కూట్ మహోత్సవాలు అత్యంత వైభవంగా మందిరం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో జరిగాయి.మీరాలంమండితో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు మందిరంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాజుల అంజయ్య మాట్లాడుతూ మందిరంలో ప్రతీ సంవత్సరం వైభవంగా మహా అన్న కూట్ మహోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బాలలు బ్రహ్మజ్ఞానులు

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** బాలలు బ్రహ్మజ్ఞానులు అని, చిన్నతనంలో గ్రహశక్తి వారిలో అధికమని ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు అన్నారు. శనివారం సాహితీ జిగీష సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పౌరాణిక క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం, ప్రముఖ కవి బండారుపల్లి రామచంద్రరావుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రముఖ కవి, కీర్తిపురస్కారగ్రహీత రఘుశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పెద్దూరి వెంకటదాసు హాజరై ప్రారంభించి ప్రసంగించారు. లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, సాహితీ జిగీష కార్యదర్శి డాక్టర్ లలితవాణి సభా సమన్వయం చేశారు.

## గడ్డమీది జంగన్నగౌడ్‌కు 'పాన్ ఇండియా నేషనల్ అవార్డు' ప్రదానం

**చిక్కడపల్లి నవంబరు 16 ప్రభాతవవార్త:** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు, సామాజిక కార్యకర్త గడ్డమీది జంగన్నగౌడ్‌కు 'పాన్ ఇండియా నేషనల్ అవార్డు' అందుకున్నారు. నగరంలో శనివారం పాన్ ఇండియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, గజల్ శ్రీనివాస్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ, అవార్డు కమిటీ అధ్యక్షుడు అద్దంకి రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల విజయ సంకల్పయాత్రకు హాజరు కావాలని శోభన్‌రెడ్డికి విజ్ఞప్తి


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి తధితరులు

**తార్నాక, నవంబర్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోర్ జిల్లా అధ్యక్షులు దయానంద్ పేర్కొన్నారు. మహాపాదయాత్రకు సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్‌ను టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి తార్నాకలోని ఆయన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాదయాత్రకు హాజరు కావాలని శోభన్‌రెడ్డిని కోరారు. ఉద్యమకారులకు తగిన గుర్తింపు కాంగ్రెస్ పార్టీతోనే వస్తుందని శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శరన్న, నియోజక వర్గ కన్వీనగర్ ఆర్.కె భూపాల్, జిల్లా జీఎస్, నరసింహ్మాచారి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మోయిన్, రాంబాబు, శేఖర్, శ్రీనివాస్, ఖాజా, జగన్ తధితరులు పాల్గొన్నారు.

### లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును ప్రభుత్వం రద్దు చేయాలని ఓ.యూలో నిరసన


ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓ.యూలో నిరసన వ్యక్తం చేస్తున్న జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్

**తార్నాక, నవంబర్ 16 ప్రభాతవార్త:** లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును ప్రభుత్వం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఓ.యూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఓ.యూలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ లగచర్లలోపేద గిరిజనుల భూములను బలవంతంగా లాక్కోవడం ధారుణమన్నారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై అక్రమంగా కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని నిరసిస్తూ న్యాయంకోసం ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిరసన చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఫార్మాకంపెనీ ఏర్పాటు కోసం పేదల భూములను లాక్కునేది ఏమిటని ప్రశ్నించారు. ఆ ఫార్మకంపెనీపై ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి కి చెందిన భూములను ఇవ్వాలన్నారు. చెంచులపై జరిగిన దాడి ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క లంబాడీలపై జరిగిన ధాడిపై స్పందించక పోవడం విడ్డురంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఫార్మా కంపెనీల కోసం పేదల భూములను లాక్కోవద్దన్నారు. వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.


పేట్ బషీరాబాద్ పార్క్‌లో 1992-93 బ్రాంచ్ జెపిహెచ్ఎస్ జీడిమెట్ల కుత్బుల్లాపూర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందగా జరుపుకున్నారు.

## గాంధీలో పనిచేయని ఎక్స్‌రే యంత్రాలు

**హైదరాబాద్, నవంబరు 16 ప్రభాతవార్త** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఆరు నెలలుగా ఎక్స్‌రే యంత్రాలు పనిచేయడం లేదు. ఆస్పత్రి మొత్తం ఐదు యంత్రాలు ఉండగా.. అందులో నాలుగు మూలన పడ్డాయి. ఒకే యంత్రం పనిచేస్తుండటంతో ఇన్ పేషెంటర్లు, ఔట్‌పేషెంటర్ల విభాగాలకు చెందిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత్యంతరం లేని పరిస్థితుల్లో ఓపీకి వచ్చే రోగులు బయట ప్రైవేటు దయాగ్నస్టిక్ సెంటర్లను ఆశ్రయించి ఎక్స్‌రేలు తీయించుకుంటున్నారు. డబ్బులు లేని నిరుపేదలు ఆస్పత్రిలోనే ఎక్స్‌రే తీయించుకోవాలనుకుంటే రెండు, మూడు రోజులు ఎదురుచూడాల్సి వస్తోందని రోగులు పేర్కొంటున్నారు. కాగా, హైదరాబాద్లో అర్ధరాత్రి ప్రమాదాలకు గురైన వారు దాదాపు 150 మంది వరకు అంబులెన్స్ ల్లో గాంధీకి వస్తుంటారు.దీంతో అత్యవసర పరిస్థితుల్లో వీరికి ఎక్స్‌రేలు తీయడం ఇబ్బందిగా మారుతోంది.ఆరు నెలలుగా యంత్రాలు పనిచేయకపోయినా..పట్టించుకోకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పద్మశాలిసంఘం జిల్లా స్థాయి సమావేశం



**అత్తాపూర్ నవంబరు16,ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ భావన రుషి నగర్, శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికల అధికారులు వేముల వెంకన్న, కాశి , యాదగిరి కోట, జనార్ధన్, చిప్ప లక్ష్మీ, నరసింహమూర్తిలు హాజరై ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలు విభాగాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మచ్చ సుధాకర్ , యువజన విభాగం, చేనేత విభాగం, మహిళా విభాగం, మీడియా విభాగం, పురోహితుల విభాగం, డాక్టర్లు, న్యాయవాదులు మరియు ఇతర విభాగాలకు కూడా ప్రతినిధులను ఎంపిక చేశారు.అనంతరం వారికి నియామక పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ సుధాకర్ మాట్లాడుతూ..పద్మశాలి సంఘం పట్ల నాయకత్వం చాటాలని పిలుపునిచ్చారు. ఎంపికైన వారు కింది స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. పద్మశాలి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థాయి పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

### పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రఖ్యాత రచయిత

ప్రముఖ న్యాయవాది, ప్రఖ్యాత రచయిత బెర్జిస్ దేశాయ్ తన తాజా నవల మర్డర్ ఎట్ ది రేస్ కోర్స్‌ను ఆవిష్కరించారు. ఇది గుర్రపు పందేల ప్రపంచంలోని చీకటి లోతుల్లోకి వెళ్లే అద్భుతమైన పుస్తకం. ఈ పుస్తకం ప్రతి మలుపుతో పాఠకులను పంటి బిగువన ఉంచుతుందని వెల్లడించారు.

## రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా వేమిరెడ్డి నర్సింహారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 16 ప్రభాతవార్త :** రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్‌గా వేమిరెడ్డి నర్సింహారెడ్డి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా, జాతీయ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.కాగా, రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వ జాయింట్ రిజిస్ట్రార్ వై.పరిమిళాదేవి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో వేమిరెడ్డి నర్సింహారెడ్డి వరుసగా ఐదవసారి చైర్మన్‌గా ఎన్నికయ్యారు.అలాగే వైస్ చైర్మన్‌గా టి.సుధీర్‌రెడ్డి,డైరెక్టర్లుగా బి.రామ్‌రెడ్డి, ఎ.జైపాల్‌రెడ్డి, ఘన్ శ్యామ్ భేటి, జి.క్రాంతిరెడ్డి, జి.నిర్మాలాదేవి, కె.శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్బన్ బ్యాంకులు జారీ చేసే డిడిలకు, బ్యాంక్ గ్యారంటీలకు రాష్ట్ర ప్రభుత్వంఆమోదించడం లేదన్నారు.



పూజల్లో పాల్గొన్న గురుస్వామి శ్రీ గిరీష్ నాయర్

## అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం

**నందిగామ, నవంబర్ 16 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం గురుస్వామి గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో నందిగామ విద్యా కమిటీ మాజీ చైర్మన్ జ్యాగారి రాములు ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి ఆశీస్సుల అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఆలయంలో మొదటి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాములును పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, బి సుదర్శన్ గౌడ్, చించోటి కృష్ణ గౌడ్, బి కృష్ణ యాదవ్, ఎర్రగారి రమేష్ , రాములు పలువురు స్వాములు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ నవంబర్ 16 ప్రభాతవార్త** కల్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నందిగామ మండలం బండో నిగూడ గ్రామానికి చెందిన నలుగురు జక్కని దీప్తి, జాలగూడెం పూజిత, పి అనూష, జట్టసోనీ లబ్ధిదారులకు శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లీడుకొచ్చిన నిరుపేద యువతులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమన్నారు. కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, జట్ట శ్రీశైలం, జాలగూడెం రాజు, బొక్కల యాదయ్య, కూతురు పాండు తదితరులు ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి అందరి జీవితాల్లో వెలుగులు తేవాలి

### భక్తిశ్రద్ధలతో హోమాలు వ్రతాలు



నందిగామలో హోమం నిర్వహిస్తున్న దంపతులు

**నందిగామ, నవంబర్ 16 ప్రభాతవార్త** పవిత్ర కార్తీక పౌర్ణమి తమ జీవితాల్లో వెలుగులు తేవాలని పూజలు చేస్తూ నోములు, హోమాలు, వ్రతాలు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నందిగామ మండలంలో కార్తీక పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో, ఇళ్లల్లో, తెల్లవారుజాము నుండి రాత్రి వరకు పూజలు కొనసాగాయి. సాయంత్రం వేళల్లో ఇళ్ళను రకరకాలదీపకాంతులతో అలంకరించారు. ఇంటిల్లిపాది ఆనందోత్సవాల మధ్య బాణసంచా కాల్చి, విందు వినోదాలతో సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

**తలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో ఆత్మీయులు, జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా నిలిచే తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ లలిత జోతయ్య ఆధ్వర్యంలో మండలంలోని దినపత్రిక జర్న లిస్టులకు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా లలిత జోతయ్య మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఆమోదమని, స్వచ్ఛందంగా, ఎలాంటి జీతభత్యాలు లేకుండా తమ సేవ కార్యక్రమాలు నిర్వర్తిస్తుంటారని ఆయన అన్నారు. సమాజంలోని మేలుకొలుపుగా వీరి పాత్ర కీలకమనీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయకులు సిహెచ్ భూపాల్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు విష్ణువర్ధన్, అధ్యక్షులు దరువుల శంకర్, జర్న లిస్టులు ఎన్నడ్ల వెంకటరెడ్డి, చంద్రకుమార్, శ్రీను, రాజేం దర్, గణేష్ సింగిల్ విండో డైరెక్టర్. కటికల శేఖర్. రాజు. శీను ఉన్నారు.

## నేడు కరంట్ బంద్

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని కండ్లకోయ విద్యుత్ స్టేషన్ పరిధిలోని గోద్రెజ్ ఫీడర్ ప్రాంతంలో నేడు కరంట్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. గోద్రెజ్ ఫీడర్ పరిధిలోని కరంట్‌వైర్లకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోద్రెజ్ పారిశ్రామిక ప్రాంతంలో కరంట్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపాడు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరాడు.

### జీవవైవిధ్యంలో సూక్ష్మజీవులది కీలకపాత్ర

పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పలు రకాల సూక్ష్మజీవుల జాతులు కీలకపాత్ర పోషిస్తా యని ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సద్గురు ఉద్బోధించారు. అజల్ బైజాన్ దేశంలోని బాకులో జరిగిన కాప్ 29 సదస్సులో సద్గురు అంతర్జాతీయన నాయకులు ప్రముఖులు పర్యావరణ వేత్తలతో ప్రసంగించారు. అలాగే భూసార పరిరక్షణ మొక్కలపెరుగుదల ఆరోగ్య భద్రతపైనా చర్చించారు.

## లంబాడాలకు అన్యాయం జరిగితే సహించం

### మూడవత్ రాంబాల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి



**శంషాబాద్. నవంబర్ 16. ప్రభాతవార్త** .వికారాబాద్ జిల్లా లగచర్ల ప్రాంతంలోని గిరిజనులపై కేసులు బనాయించి అరెస్టు చేయడం పట్ల లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్. తీవ్రంగా ఖండించారు. శనివారం శంషాబాద్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడవత్ రాంబల్ నాయక్ . రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు , కడవత్ హుమ్లా నాయక్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన డాక్టర్ తేజావత్ బె ల్లయ్య నాయక్ జాతీయ నాయకుడు ఆధ్వర్యంలో పరిశీలించడం జరుగుతుం దన్నారు. లగచర్ల గ్రామం, రోటిబండ తండా, పులిచెర్ల కుంట తండా మైసమ్మ గడ్డ తండా విధులకుంట తండా గడ్డమీద తండా హకీంపేట పోలేపల్లి ఈదులపల్లి తదితర గ్రామాలను సందర్శించి ప్రజల పై గత వారం రోజులుగా జరుగుతున్న విషయాలపై ముఖాముఖి చర్చించడం జరుగుతుందని తెలిపారు. అష్టదిగ్బంధంలో చేసి మా పచ్చని పొలాలలో కాలుష్య భూతాన్ని తీసుకోరావడానికి ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని తెలియజే శారు,

## ఆపద సమయంలో పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట నవంబర్ 16 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కేశంపేట మండల పరిధిలోని 19 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 7 లక్షల 30 వేల రూపాయలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో అప్పటి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యా,వైద్యం, కులవృత్తుల వారికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశ్ , నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, వై. గిరి యాదవ్, భాస్కర్ గౌడ్ ,టి.సుదర్శన్, తైద పర్వతాలు, బండెల రాజేందర్ రెడ్డి, సమీర్, కరుణాకర్, యండి.అమేర్, నాగేశ్వర్, లింగం యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంకరుడి విగ్రహ ప్రతిష్టాపన పనులు ప్రారంభం

**తలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా తలకొండపల్లిలో శ్రీ నరసింహస్వామి గుట్ట దగ్గర వెలసిన శివలింగం గుండుపైన శంకరుడి విగ్రహం తలకొండపల్లి జడ్పిటిసి మాజీ మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్, శనివారం విగ్రహం స్టార్ట్ చేయడం జరిగింది, ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య గారు, వెంకటేష్ యాదవ్, శివకుమార్, వినోద్, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు,

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకి నిలయాలు

### మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త:** దేవాలయాలు మానసిక ప్రశాంతతకి నిలయాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామంలోని ప్రాచీన శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సహస్ర దీపాలంకరణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేలాది దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా డీసీపీ సునీత రెడ్డి మాట్లాడుతూ..దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గుర్తుచేశారు. ఆలయాలు భారత సంస్కృతీసంప్రదాయాలకు తార్కాణాలని తెలిపారు. గ్రామ యువత తమ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యుడు డా. రావి నూతల శశిధర్, ఇబ్రాహీంపట్నం తిదిశి కే పి వి రాజు, ది। సత్యనారాయణ లతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ భజన బృందం సభ్యులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడు,రేపు టీజీపీఎస్సీ గ్రూప్3 పరీక్ష

### జిల్లాలో వ్యాప్తంగా 102 కేంద్రాలు

### పరీక్ష రాయనున్న 45918 మంది అభ్యర్థులు

**హైదరాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త:** నేటినుంచి టిజిపిఎస్సీ గ్రూప్3 పరీక్షలు జరగనున్నాయి. 17,18 తేదీల్లో జరగనున్న ఈపరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవని,అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు సాయంత్రం పరీక్ష కోసం 1.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 45918 మంది అభ్యర్థులు గ్రూప్3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 102 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం 27 కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు.



శామీర్‌పేట సొసైటీ వద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ ఎల్.సుగుణబాయి

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మికంగ తనిఖీ

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. శనివారం శామీర్‌పేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. రైతుల నుంచి వరి ధాన్యం సేకరణ, కొనుగోలు, పలు విషయాలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిని, సిఇఒ నర్సింలును, రైతులను వరి ధాన్యం కొనుగోలు విషయంపై ఆరా తీశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లను, వరి ధాన్యం స్టాక్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. సన్నవడ్ల కొనుగోలు సమయంలో సన్న వడ్లను, దొడ్డు వడ్లను వేరువేరుగా కొనుగోలు చేయటం జరుగుతుందని, సన్నవడ్ల బస్తాలకు ఎస్ అనే అక్షరంతో పాటు జిల్లా, సెంటర్ కోడ్ నెంబరు కూడ ఉంటుందని లోడ్ కూడ వేరువేరుగా చేసి రైస్‌మిల్లులకు పంపటం జరుగుతుందన్నారు. రిజిష్టర్లను కూడ ప్రత్యేకంగ ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు తరువాత 48గంటల్లో రైతుల ఖాతాల్లో రూపాయలు జమ అవుతుందన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణబాయి, శామీర్‌పేట తహసీల్దార్ యాదిగిరిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సిఇఒ నర్సింలు, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, డైరక్టర్ ఎల్.నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీసర ఆర్డీఓను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



కీసర ఆర్డీఓ సైదులును కలిసి సన్మానించిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కీసర ఆర్డీఓ సైదులును మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మేడ్చల్ ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన బి.నర్సింలుయాదవ్ మర్యాదపూర్వకంగ వెళ్లి ఆయనను కలిసి సన్మానించారు. శనివారం మూడుచింతలపల్లి మండలం నుంచి కీసరలోని ఆర్డీఓ కార్యాలయంకు వెళ్లి మర్యాదపూర్వకంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన బి.నర్సింలుయాదవ్ వెళ్లి కలిసి సన్మానించారు. రెవెన్యూ సంబంధిత విషయాలపై ఆర్డీఓతో ఆయన చర్చించారు. ఆ తరువాత కీసర సిఐ వెంకటయ్యను మర్యాదపూర్వకంగ కలిసి ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శశిధర్‌రెడ్డి, అడ్వకేట్ శేఖర్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, భద్రయ్య, నర్సారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రత మహోత్సవం



ఉద్దేమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో జరిగిన సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రత మహోత్సవం దృశ్యం,పాల్గొన్న పాలకవర్గం వారు దంపతులు, భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో కార్తీకమాసంను పురస్కరించుకుని శనివారం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతమహోత్సవ కార్యక్రమం ఘనంగ జరిగింది. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని ఆ ఆలయంలో సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతమహోత్సవ కార్యక్రమం కన్నుకల పండుగగా జరిగింది. ఈ సందర్భంగ భక్తులు పాల్గొని శ్రీవిష్ణు (శ్రీవేంకటేశ్వరస్వామిని)ను శివున్ని వారు దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉచితంగ కంటి వైద్య శిబిరం నిర్వహించి పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పలువురు దంపతులు, భక్తులు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా ఆదివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.బలరాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి కొండాపూర్ ఏజిఎల్ ఫీడర్ పరిధిలో డిటిఆర్ నిర్వహణ చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర ం 4:30 గంటల వరకు పలుచోట్ల కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ వ్యవసాయ పొలాలు, సత్తిరెడ్డి పొలం, మాధవరెడ్డి విగ్రహం ఏజిఎల్, అర్చనసోలార్ ఏజీఎల్, జిడ్డు కృష్ణమూర్తి ఏజీఎల్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ బలరాం కోరారు.

## స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈ నెల 19న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, కౌన్సిలింగ్

### మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త**

స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈ నెల 19వ తేదీన సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, కౌన్సిలింగ్ జరుగుతుందని అభ్యర్థులు హాజరు కావాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి సూచించారు. శనివారం ఆయన పేర్కొంటూ ఉదయం 10.30గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ విద్యా సర్టిఫికెట్స్, స్థానికతకు సంబంధించిన ధృవపత్రాలతో పాటు రావాలని, సెలక్ట్ అయిన అభ్యర్థులందరు ఎటువంటి ఫేక్ కాల్స్ నమ్మవద్దని, ఉద్యోగ నియామకానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్ మాత్రమే విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం అధికారులం అని చేస్తే అగంతకులు అని నమ్మవద్దని, అభ్యర్థులు, కుటుంబ సభ్యులు వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)కి వాట్సాప్ హెల్ప్‌లైన్ నెంబరు 9440446106, టోల్‌ఫ్రీనెంబరు 1064 లేదా సమీప పిఎస్‌కు నివేదించాలని సూచించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో పని దినములలో ఎవను సంప్రదించవచ్చని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి స్పష్టం చేశారు.

## జిల్లా టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో జరిగిన హాస్టల్ వెల్ఫేర్ అఫీసర్స్ ఫోరం ఎన్నికలు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో జరిగిన హాస్టల్ వెల్ఫేర్ అఫీసర్స్ ఫోరం ఎన్నికలు, ఎన్నికైన వారిని అభినందించిన జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఎన్నికలు జిల్లా కలెక్టరేట్‌లో జరిగాయి. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ అధ్యక్షతన యూనియన్ నిబంధనల ప్రకారం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఎన్నికలు జరిగాయి. మూడు సంవత్సరాల వరకు నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగిందని ఎన్నికల అధికారి మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రకటించారు. హాస్టల్స్ జిల్లా వెల్ఫేర్ అధ్యక్షులుగా ఎం.మాణిక్యం (ఘట్‌కేసర్) ఎన్నికయ్యారు. కార్యదర్శిగా కె.కమల్‌దాస్, కోశాధికారిగా ఈ తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా వి.నరసింహ, జాయింట్ సెక్రటరీగా యు.జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.రాఘవేంద్ర, ప్రచార కార్యదర్శిగా జి.శ్రవణ్,కార్యవర్గసభ్యులుగా పి.శ్రీనివాస్, మహిళా ఇసి సభ్యురాలుగ కె.వెంకటలక్ష్మిలు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎండి గౌస్‌హస్మి, మాదవగౌడ్, మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ కార్యదర్శి భరత్‌కుమార్, జిల్లా కోశాధికారి ఈఎస్‌ఎస్ గిరికాంత్, జాయింట్ సెక్రటరీ రజిని, ప్రచార కార్యదర్శి వి.కొండల్‌రావు, మల్కాజ్‌గిరి యూనిట్ సెక్రటరీ కె.వేణుగోపాల్, మల్కాజ్‌గిరి ఉపాధ్యక్షురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తులకు గాయాలు

**కేశంపేట, నవంబరు 16, ప్రభాతవార్త** మండల పరిధిలోని లేమామిడి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. లేమామిడి గ్రామ గ్రామానికి చెందిన నందం చారి పొలం దగ్గరికి వెళ్తుండగా తలకొండపల్లి నుండి పోమల్ పల్లి వెళుతున్న వ్యక్తి పల్సర్ బైక్ తో ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని 108 ద్వారా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## మాజీ సిఎంకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**తలకొండపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ వివాహానికి ఆహ్వాన పత్రిక అందించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని విఎంఆర్ కన్వెన్షన్ లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ వివాహ మహోత్సవానికి రావలసిందిగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారిని ఎర్రవెల్లి లోని కెసిఆర్ గారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

## 10 శాతం పెట్టుబడితో 90 శాతం బ్యాంకు రుణాలు

### స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు

### నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 16 (ప్రభాతవార్త) ప్రతినిధి:** మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తో జరిగిన విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమావేశంలో సౌరశక్తికిఆమోదం లభించిందన్నారు. ఒక్కో సంఘానికి ఒక్కో మెగావాట్ తో రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు సిద్ధంగా ఉందని ఆయనతెలిపారు.ప్లాంట్స్ అనువైన స్థలాలు గుర్తించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో గ్రామీణ మహిళా సంఘాలకు రాయితీపై సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు ఉపాధి అవకాశాలను ఆడపడుచులకు కల్పిస్తున్న ప్రభుత్వం త్వరలో ఆర్టీసీ బస్సుల కొనుగోలు మహిళా సంఘాలతో చేయాలని నిర్ణయించిందని ఆయన చెప్పారు.

## నేడు,రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఆది,సోమవారాల్లో పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజన్ ఏడీఈ ఓప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్,ఎబి స్విచ్చెస్, ట్రీకటింగ్ వర్క్స్ కారణంగా రెండురోజులపాటు మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు.ఎర్రమంజిల్ సబ్‌స్టేషన్ పరిధిలోని రెడ్‌రోజ్ ఫీడర్, పరిధిలోని సంగీత్‌నగర్, కపాడియా లైన్, సివిల్ సప్లైగల్లీ, ఎర్రమంజిల్ మెయిన్‌రోడ్‌లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఆది, సోమ వారాల్లో విద్యుత్ నిలిపివేయనున్నారు.

## సొసైటీ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషిచేయాలి

### విభేధాలు లేకుండా రైతులకు సేవలు అందించాలి

### ఎదులాబాద్ నూతన సొసైటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** సొసైటీ ద్వారా గోదాము, ఫంక్షన్‌హాలు నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తామని మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం ఆవరణలో శనివారం సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన సొసైటీ మాజీ చైర్మన్లు, మాజీ డైరక్టర్లతో సలహా సమావేశం నిర్వహించారు. 71వ సహకార వారోత్సవాల్లో భాగంగా గత పాలకవర్గ సభ్యుల నుంచి సొసైటీ అభివృద్ధి కోసం అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించారు. మాజీ సుధీర్‌రెడ్డి హజరై మాట్లాడుతూ రైతులకు భూమి తనఖా చేసుకొని 5 లక్షల వరకు ఋణాలు ఇవ్వవచ్చని, శిక్షణా అకాడమీకి ఇచ్చిన గోదాము అద్దె కాలాన్ని 10 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలకు తగ్గించాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో కొత్తగా మూడుచింతలపల్లి, ఎదులాబాద్ సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. సొసైటీ పాలకవర్గం ఏమైనా అంతర్గత సమస్యలు ఉంటే ఎంసీ సమావేశంలో చర్చించి పరిష్కారం చేసుకోవాలని బహిరంగంగా వాగ్వివాదాలు చేసుకోవద్దని సూచించారు. పాలకవర్గ సభ్యులు విభేధాలు పక్కన బెట్టి రైతుల శ్రేయస్సు, సంఘం బలోపేతంపై శ్రద్ద వహించాలని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ గతంలో సొసైటీ పాలకవర్గ సభ్యుల కుటుంబీకులను ఏనిబంధనల ప్రకారం ఉద్యోగాల్లో నియమించారని ప్రశ్నించారు. గోదాము అద్దె పూర్తిగా చెల్లించకుంటే మాఫీ చేశారని పేద రైతులు ఋణాలు చెల్లించకుంటే ముక్కు పిండి వసూలు చేస్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో సొసైటీ అధికారి బంధువులు ఋణాలు పొంది చెల్లింకపోగా మాఫీ చేశారని రైతులు సక్రమంగా వాయిదాలు చెల్లిస్తున్నారని వారి ఋణాలను కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు తక్కువ వడ్డీకి బంగారు, పంట ఋణాలు ఇవ్వాలని కోరారు. డైరక్టర్ ధర్మారెడ్డి, మాజీ డైరక్టర్ విశ్వనాధంకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడింది. చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్ పోచిరెడ్డిలకు మధ్య వాగ్వివాదం జరిగి వ్యక్తి గత విషయాలను లేవనెత్తి దూషించుకున్నారు. ఈసందర్భంగా రైతుల ఋణమాఫీపై ప్రభుత్వంపై రైతాంగాన్ని అసంతృప్తిగా ఉందని అంతటా అమలు చేసినా సొసైటీ ఋణాలు పొందిన రైతులకు మాఫీ కావడం లేదని మాజీ డైరక్టర్ సత్తయయ పేర్కొన్నారు. రైతులకు ఋణమాఫీ తప్పకుండా అమలు అవుతుందని సొసైటీలో 1,230 మంది జాబితాను ప్రభుత్వంకు అందజేశారని ఆన్‌లైన్ సమస్యలు తీరాయని త్వరలోనే మాఫీ అవుతుందని చైర్మన్ రాంరెడ్డి తెలిపారు. సొసైటీ బలోపేతానికి సలహాలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం కాస్తా సొసైటీ సాధారణ సర్వసభ్య సమావేశం లాగానే వాగ్వివాదనలు వేదక అయ్యింది. ఎప్పటి మాదిరిగానే కొందరు డైరక్టర్ల వాదనలు జరిగాయి. ఈసమావేశంలో సొసైటీ ఎండి రాహుల్, మేనేజర్ రత్న జయప్రకాష్, మాజీ చైర్మన్లు దొంకెన బిక్షపతిగౌడ్, గొంగళ్ల స్వామి కురుమ, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు బైనగారి సత్తయ్య, పొతబత్తిని స్టీవెన్, కర్రె రాజేశ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, కందుల కుమార్, సొసైటీ డైరక్టర్లు జిల్లాల పోచిరెడ్డి, గోపు బాల్‌రాజ్‌యాదవ్, గ్యార వెంకటేశ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, వడిత్య మహేందర్‌నాయక్, మాజీ డైరక్టర్లు బొక్క ప్రభాకర్‌రెడ్డి, గాయరు విశ్వనాధం, నిరుడి మహంకాళీ, జవాజీ సత్తయ్య పాల్గొన్నారు.

## ఆలయానికి హుండీ బహుకరణ

**ఆమనగల్లు నవంబరు 16, ప్రభాతవార్త:** ఆమనగల్లు జంగారెడ్డిపల్లి గ్రామాల మధ్యగల శ్రీ అంతరింతుర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంకు జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్ది అనిత మల్లేష్ దంపతులు భక్తి పూర్వకంగా హుండీ విరాళంగా అందజేశారు. శనివారం ఆలయ ఆవరణలో జరిగిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో దంపతులు పాల్గొని హుండీ బహుకరణ చేశారు. ఆలయ పూజారులు ఆలయ అభివృద్ధి కమిటీ సమక్షంలో హుండీకి పూజలు నిర్వహించి స్వీకరించారు. ఈ మేరకు దాతలు మద్ది అనిత మల్లేష్ దంపతులను ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో శాలువ కప్పి సత్కరించి అభినందించారు.సందర్భంగాదాతలు మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి సూచికంగానే హుండీ బహుకరించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పబ్బ పరమేష్ గౌడ్, దుద్దు ఆంజనేయులుయాదవ్, ఉప్పుల రాజు, రవి, రామచంద్రయ్య,మల్లేష్ కొండల్, కృష్ణ, నరసింహ, శ్రీశైలం విజయ్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

**పరిగి నవంబర్ 16 ప్రభాతవార్త** : నేడు, రేపు పరిగి పట్టణంలో జరిగే గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. 17, 18వ తేదీలో జరుగుతున్న పరిగి పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్, పల్లవి డిగ్రీ కళాశాల, న్యూ బ్రిలియంట్ హై స్కూల్, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, విద్యారణ్యపురి లోని ఒగా బిఈడి కళాశాల సెంటర్లలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహిస్తున్నట్లు, ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. గుంపులు గుంపులుగా ఉండకూడదని, జిరాక్స్ సెంటర్ల ను మూసి వేయాలన్నారు.. పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి ఉండదని, పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణకు మాల మహానాడు వ్యతిరేకం



మాల మహానాడు సంఘం నాయకులు వినతిపత్రం అందజేస్తున్న మాల మహానాడు సంఘం నాయకులు

**చౌడపూర్ నవంబరు16 ప్రభాతవార్త** : ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణకు మాల మహానాడు వ్యతిరేకిస్తుందని, రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ తెలిపారు. హైదరాబాద్, ట్యాక్ బండ్, బి.ఆర్.కే భవన్ లో ఎస్సీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర సూపరిండెంట్ సయ్యద్ ఉస్మాన్ అలీకీ, ఎస్సీ వర్గీకరణ ఆపాలని వికారాబాద్ మాల మహానాడు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు...జాతినిర్మాణం,హక్కులకోసం అన్నివర్గాలు కలిసి పని చేయాలే గాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకూడదని అన్నారు.. తెలంగాణ రాష్టంలో ఎస్సీ,ఎస్టీల జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటానుపెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు, రాజ్ కుమార్, పరిగి డివిజన్ సలహాదారులు పోచయ్య, జిల్లా సలహాదారులు ధరూర్ అంజయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా

**-పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**చౌడపూర్, నవంబరు 16, ప్రభాతవార్త** : చౌడపూర్ మండల కేంద్రంలో పర్యటించి, కార్యకర్తలతో శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమావేశమయ్యారు.బిఆర్ఎస్పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, ఏ అవసరం ఉన్న సమాచారం ఇవ్వాలన్నారు.మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముబీన్కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని, ఇంటికివెళ్లి ధైర్యం చెప్పారు. .అనంతరం మందిపాల్ గ్రామంలో బంగ్రంపల్లి కేశవులు మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకుని, భాదిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్, సీనియర్ నాయకులు పాలనర్సింలు, పెంటయ్య,లక్ష్మయ్య, కృష్ణయ్య, యువనాయకులు మఠం రాజశేఖర్ ,శంకర్, రమేష్,దాసు, రాములు, శీను, నర్సింలు, మానయ్య, నర్సింలు, కృష్ణయ్య, రాములు, రామకృష్ణ, రమేష్,నరేష్, చందు,పరిగి అశోక్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**కోట్పల్లి,నవంబరు 16 ప్రభాతవార్త;** ఏడుగురు పేకాట రాయులు అరెస్టు చేసి కేసు నమోదు చేసిన సంఘటన కోట్పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కోట్పల్లి మండల కేంద్రానికి చెందిన గద్దకింది ఏల్లయ్య, పళ్ల ప్రవీణ్కుమార్, తుమ్మాళి భాస్కర్, సలీం కూరేషీ, ఎండి గౌస్,(ఫక్రుద్దిన్) నేర్లపల్లి రాంచెంద్రి, బాలిజగూడెం శ్రీశైలం, మరి కొందరు కుమ్మరి లాలప్ప కిరణ దుకాణం ముందు తెల్లవారు జామున పేకాట అడుతుండగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో వెంటనే పోలీసులు అక్కడి చేరుకోని పేకాట అడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద ఉన్న నగదు రూ,8200, స్వాదినం చేసుకోని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై స్రవంతి పేర్కొన్నారు.

## లగచర్ల ఘటపలో పరారీలో కీలక నిందితుడు

**-గ్రామం విడిచి వెళ్లిపోయిన రైతులు**
**-పోలీసుల అదుపులో పలువురు నిందితులు**

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన లగచర్ల ఘటనలో కీలక నిందితుడిగా భావిస్తున్న సురేష్ పరారీలోనే ఉన్నాడు.ఫార్మ విలేజ్ ఏర్పాటులో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,కడా ప్రత్యేక అధికారి తదితరులపై జరిగిన దాడిపై ప్రభుత్వం సీరియస్గా తీసుకుంది.ఈ క్రమంలో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.దాడి ఘటనలో ఏ1గా పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని చర్లపల్లి జైలుకు తరలించాగా మరో 20 మందిని ముందు పరిగి జైలుకు తరలించిన అనంతరం సంగారెడ్డి జైలుకు తరలించారు.

కాగా దాడి ఘటనలో కీలక నిందిదుతు సురేష్ ఇంకా పరారీలోనే ఉండడంతో అతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృంధాలు ముమ్మరంగా గాలిస్తున్నారు.ఘటన అనంతరం ఇదివరకు 21 మందిని అరెస్టుగా చేయగా మిగితా వారి కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. ఇదిలావుండగా పోలీసుల పట్టుకుంటారనే భయంతో పలవురు యువకులు గ్రామం విడిచి వెళ్ళిపోయినట్లు తెలుస్తుంది.కాగా శనివారం పలువురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం వారిని రిమాండ్కు పంపనున్నట్లు సమాచారం.దాడి ఘటన అనంతరం లగచర్ల గ్రామంలో పోలీసుల పికెటింగ్ కొనసాగుతుంది·

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రూ.35లక్షల 38వేల 500 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్, నవంబరు 16 ప్రభాతవార్త** : పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లేడ్-చౌదరిగూడ, కొందుర్గు, కేశంపేట, ఫరూఖ్నగర్ మండలాలతో పాటు షాద్నగర్ పట్టణానికి చెందిన 117 మంది లబ్దిదారులకు రూ.35లక్షల 38వేల 500 రూపాయల విలు వల గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. నందిగామ మండలానికి చెందిన 26 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కోసం రూ.26లక్షల 3వేల 116 విలువగలచెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని, గతంలో ఎమ్మెల్యే, ఎంపీల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులుకాసేవారని, నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయన్నారు. గతప్రభుత్వ హయాంలో లబ్దిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్లో ఉన్న వాటికి కూడా నిధులు మంజూరు చేశామన్నారు.కాంగ్రెస్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. అనారోగ్యకారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వివరించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రాన్ని దివాలాతీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ పథకాలలో అవినీతికి పాల్పడిందని అన్నారు. అన్ని మండల పార్టీ అధ్యక్షులు,నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే వెనక్కితీసుకోవాలి

**మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**కడ్తాల్, నవంబరు 16, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గ్రామపంచాయతీ పరిధిలోఫార్మాకోసం జరుగుతున్న భూసేకరణలో రైతులది దాడి కాదని అది రైతు తిరుగుబాటు అనికడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.రేవంత్రెడ్డి అల్లుడి స్వప్రయోజనాల కోసం అక్రమంగా గిరిజనుల భూములు లాక్కొని రేవంత్ సర్కార్ గిరిజనులపై కక్షపూరితంగా కేసులుపెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని మండిపడ్డారు. అల్లుడి స్వప్రయోజనాల కోసం అమాయకపు గిరిజనుల భూములను లాక్కొని అల్లుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

భూములు ఇవన్నీ రైతులపై పైశాచికంగా దాడులు చేపట్టడంతో పాటు అక్రమకేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని దశరథ్నాయక్ అన్నారు.అక్రమకేసులు పెట్టిన రైతులను వెంటనే విడుదల చేసివారిపై పెట్టిన కేసులు కొట్టేయాలని డిమాండ్ చేశారు.

లేనియెడల కల్వకుర్తి నియోజకవర్గం నుండి దాదాపుగా 2000మంది గిరిజనులతో కొడంగల్ చౌరస్తాలో రాస్తారో కోచేపడతామని డిమాండ చేశారు. భూములు కోల్పోతున్న గిరిజనులకు తాము అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కొడంగల్ గిరిజన ప్రజలు నిన్నునమ్మి గద్దెనెక్కిస్తే ఇవాళ వాళ్లొ ఏకక్షపూరితంగా భూములు లాక్కొని జెళ్ళపాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. నిన్ను గద్దె నెక్కించిన ప్రజలే త్వరలో గద్దెదించే పరిస్థితి వస్తుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ హరి చంద్నాయక్, లోకేష్ నాయక్, ఛత్రునాయక్, కస్న నాయక్,మాజీ ఉపసర్పంచ్ల శారద పాండు, రమణ,మాజీవార్డు సభ్యులు శ్రీను, సోమల, భీమన్, అంజి నాయక్, జగన్, నాయకులు బిచ్య నాయక్ రాములు నాయక్ పాండు నాయక్ కోట్య నాయక్ రమేష్ నాయక్ రవినాయక్ గణేష్ నాయక్ భీమ్లా ధర్మరాజశేఖర్ రాజు శ్రీనుశ్రీకాంత్ తిరుపతి వినోద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

**సిపిఐ జిల్లా కార్యాదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**మొయినాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,సిపిఐ జిల్లా కార్యాదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు, శనివారం మండల సిపిఐ పార్టీ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలమాకుల జంగయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిందని, వెంటనే పేద ప్రలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు ఇచ్చి హామిలను నెలబెట్టుకోవాలన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికలకు ముందు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల హామీలలో చేర్చినవాటిని ఏ ఒక్కటి అమలు చేయకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు, సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుందని, గుర్తుచేశారు, సిపిఐ కార్యకర్తలు శ్రేణులు నిరంతరం ప్రజలమధ్యలోకెళ్లి వారిసమస్యలను పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలునిర్వహించాలని కార్యాకర్తలకుఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం పార్టీ కన్వినర్ కే రామస్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్టీ యొక్క చరిత్రను పోరాటాల నేపథ్యాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

పార్టీ యొక్క పోరాటస్ఫూర్తితో పార్టీ యొక్క అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలన్నారు, కార్యాక్రమంలో సిపిఐ మండల కార్యాదర్శి కే.శ్రీనివాస్ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మంజుల, సిపిఐ నాయకులు వెంకటయ్య, జలీల్ మోహన్ రెడ్డి,సత్తయ్యగౌడ్,బోనాలప్రభాకర్, జహంగీర్రత్నయ్య, నరేందర్ తధితరులు పాల్గోన్నారు,

## గ్రామీణులకు వైద్యసేవలు అందించడం పుణ్యకార్యం



వైద్యసేవలందిస్తున్న వైద్య బృందం

**నవాబుపేట, నవంబరు16, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలకు వైద్యసేవలంధించడం పుణ్యకార్యమని మాజీ సర్పంచ్ ఎం రత్నం అన్నారు. శనివారం మండల పరిధిలోని గేటువనంపల్లిలో జేఆర్హెచ్ మైనింగ్ నిర్వాహకుడు రోహన్జేమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యం విషయంలో పటింపు ఉండదని పనిభారంతో నిర్లక్ష్యధోరణి అవలంభించడం జరుగతోందని అన్నారు. దీంతోగోటితోపోయేది గొడ్డలిదాక తెచ్చుకుని బాధపడుతుంటారని చెప్పారు.ఈనేపథ్యంలోనే వారికి ఇలాంటి వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పూర్తిస్థాయిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు వైద్యసేవలు అంధించడం అభినందనీయమని ఆయన కొని యాడారు. జేఆంహెచ్ప్రాజెక్టుఇంచార్జీకె.ప్రసాద్మెడిక్యూర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

**షాద్నగర్,నవంబరు 16, పభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సామాజిక, ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని షాద్నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. శనివారం ఫరూఖ్నగర్లో సర్వేలో భాగంగా మహ్మద్ అలీఖాన్ బాబర్ గృహంలో కులగణన సర్వే చేయగా ఆయన సిబ్బందికి సహకరించి సర్వే వివరాలు వెల్లడించారు. ఈ సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వామ్యులు కావాలన్నారు. భారత్జోడో యాత్రలో కులగణనపై రాహుల్గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

## మోటారు వాహన చట్టాలపై అవగాహన సదస్సు



డ్రైవర్లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రంగస్వామి

**షాద్నగర్, నవంబరు 16 ,ప్రభాతవార్త,:** కొత్త చట్టాల ప్రకారం లైసెన్సు లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లతో పాటు వాహన యజమానికి పదేళ్ల జైలు శిక్ష ఉంటుందని షాద్నగర్ ఏసీపీ ఎస్సీహెచ్ రంగస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్హాల్ ఆవరణలో ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేటు టాక్సీ, ఆటో డ్రైవర్లకు బీఎన్ఎస్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రాధాన్యత, ఇన్సూరెన్స్ వలన కలిగే ప్రయోజనాలు, అదేవిధంగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రయోజనాల గురించి వారికి వివరించారు. వాహనంలో అధిక సంఖ్యలో ప్రయాణీకులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు తారసపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంవీఐ వాసు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ చదువులే ఎంతో మేలు

**కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**
**కళాశాల నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం**



ఎమ్మెల్యేకు విరాళాన్ని అందజేస్తున్న మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్

**షాద్నగర్, నవంబరు 16 ప్రభాతవార్త** : నాడు ప్రభుత్వపాఠశాలలు, కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఎందరో సమాజంలో రాణిస్తున్నారని, అలాంటి ప్రభుత్వ చదువులే ఎంతో మేలని కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. షాద్నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక శివశంకర్ గౌడ్ రూ.5లక్షలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కళాశాల భవన నిర్మాణం కోసం శివశంకర్ దంపతులు మంచి మనసుతో విరాళం అందించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల భవనాన్ని ఎమ్మెల్యే ఒక్కరే నిర్మించగలరని, ఒక మంచి పనికోసం ఇందులో అందరినీ భాగస్వామ్యులను చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగ నరసింహ్మ యాదవ్, జమృద్ ఖాన్, శ్రీశైలం, కొమ్ము కృష్ణ, ముబారక్, హుస్సేన్, చంద్రపాల్, కుమార్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులు

**బొంరాస్పేట్,నవంబరు 16,ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్రము పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ -4 పరీక్షలలో దుద్యాల మండలం గౌరారం గ్రామంకు చెందిన పిడుగు శ్రీనివాస్ అబ్కారి శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంకు ఎంపిక కావడం జరిగింది. అగ్నిమాపక శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బొంరాస్ పేట్ మండలం ఎరుపుమళ్ళ గ్రామానికి చెందిన ఎస్ లక్ష్మీకాంత్ రెడ్డి రెవి న్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంకు ఎంపిక అయ్యారు.వ్యవసాయ కుటుంబంకు చెందిన ఇద్దరు యువకులు ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఇద్దరు యువకుల ం తల్లిదండ్రులు, స్నేహితులు పలువురు అభినందిచారు.

## బహుజనులకు బీజేపీ వ్యతిరేకం

**షాద్నగర్, నవంబరు 16 పభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై బీజేపీ స్పందించాల్సిన అవసరం ఉందని లంబాడీ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న లగచర్ల ఘటనపై బీజేపీ నోరు మెదపాలని ఆయన కోరారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాంబల్ నాయక్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ డి.కె.అరుణ బాధితులను పరామర్శించడానికి వెళ్తే పోలీసులు ఆమెను అడ్డుకున్నారని, దీనిపై బీజేపీ అధిష్టానం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. లగచర్ల బాధితుల పక్షాన బీజేపీ మాట్లాడకపోవడమంటే బీజేపీ రైతులు, గిరిజనులు, దళితులు, బహుజనులకు వ్యతిరేఖమని స్పష్టంగా అర్థమవుతుందని విమర్శించారు. చిన్న చిన్న విషయాలకు స్పందించే కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్, కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్రెడ్డి లగచర్ల ఘటనపై మాట్లాడకపోవడం చూస్తుంటే ఈ ఘటనను కాంగ్రెస్, బీఆర్ఎస్ వారిగా చూస్తున్నారని, అందుకే స్పందించడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడాల్సిన బీజేపీ నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజనులు, నిరుపేద ప్రజలు, గ్రామాలు పోలీసుల కబంధహస్తాల్లో ఉన్నాయని, వాటిని విడిపించేందుకు బీజేపీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఎం సోదరుడు తిరుపతిరెడ్డికి ఇచ్చిన గౌరవం కనీసం బీజేపీ ఎంపీకి కూడా లభించడం లేదని, ఈ అంశం కూడా బీజేపీకి తప్పుగా అనిపించడం లేదా అని రాంబల్ నాయక్ ప్రశ్నించారు.

## కొనసాగుతున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్, నవంబరు 16, ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్స వాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో 6 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా 2వ రోజు శనివారం అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. రాత్రికి పుష్పరథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడాకులు, వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అమ్మవారిని అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహలత, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్,అర్చకులు మాధారం యాదగిరి, బిచ్యానాయక్, ఆలయ సిబ్బంది చంద్రయ్య, రాములు, కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్రెడ్డి**

**కుల్కచర్ల, నవంబరు 16, ప్రభాతవార్త :** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాల ం రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసుని భీమ్రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుంకచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే రైతుల మద్దతు దరకు కొనుగోలు చేస్తుందని వారు తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు తేమశాతాన్ని గమనించాలని బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలని వారు తెలిపారు. రైతుల సౌకర్యార్థం దాదాపుగా ప్రతి ఊరిలో నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని రైతులు దూరప్రాంతాలకు తీసుకురాకుండా వెసులుబాటు కల్పించిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు భీమయ్య, షఫీ, పిఏసిఎస్ సీఈవో బక్కారెడ్డి, స్థానిక డైరెక్టర్లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎసిఎస్ సభ్యులకు సంస్థ అండగా ఉంటుంది

**-పిఎసిఎస్చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు**



మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పిఏసిఎస్ సిబ్బంది

**కుల్కచర్ల, నవంబరు 16, ప్రభాతవార్త :** పిఏసిఎస్ సొసైటీ బ్యాంకులో మెంబర్షిప్ కలిగిన సభ్యులకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పెద్ద అంతారం గ్రామంలో సొసైటీ బ్యాంకు మెంబర్షిప్ కలిగిన సభ్యుడు దగ్గులఎల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో బ్యాంకు తరపున డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసుని భీమ్రెడ్డి తో కలిసి 9000 రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, రైతులకు ప్రాథమిక సహకార సంఘం అండగా ఉంటుందని రుణాల మంజూరులో జాప్యం ఉండదని ఆపత్కాలంలో సహాయం అందిస్తూ మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించామని వారు తెలిపారు. రుణమాఫీ అయిన రైతులు త్వరితగతిన రుణాలు పొందాలనివారు సూచించారు. మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్ జలీల్ భీమయ్య సాయన్న సురేష్ వెంకటరాములు మృతుని కుటుంబసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండవ సారి జిల్లా అధ్యక్షుడిగా మచ్చ సుధాకర్రావు



పద్మశాలి సంఘం కమిటి సభ్యులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 16,(ప్రభాతవార్త):** పద్మశాలి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెంవసారి మచ్చ సుధాకర్రావును ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు. గత20 సంవత్సరాలుగా సంఘం కోసం సేవలు అందిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. తమసేవలకు గుర్తించి సభ్యులు తనను జిల్లా అధ్యక్ష భాధ్యతలు అప్పజెపినందుకు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారుపద్మాశాలి జిల్లా వర్కింగ్ప్రెసి డెంట్గూడ వెంకటస్వామి,రమేష్,నారాయణ,రాజేందర్, బిక్షపతి,రాజు, అంజనేయులు, లక్ష్మీనారాయణ, రవీందర్, చందు, జనార్ధన్, శేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ ఎఫ్ పేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడుచౌదరిగూడ, నవంబరు16,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందదిన 13 మందికి మూడు లక్షల 45వేల రూపాయల చెక్కులను ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్పార్టీ బిసిసెల్తాలుక అధ్యక్షుడు, మాజిఎంపిటిసి చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, నర్సింహులు, శ్రీను లింగం, ఎల్లేశ్వర్, దస్తగిరి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గొ సేవలను వినియోగించుకోవాలి

**ఘట్కేసర్, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రజల ఇంటి వద్దకే ఆర్టీసీ పార్సిల్ సేవలను అందిస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్కేసర్ బైపాస్ రహదారిలో బస్స్టాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రాన్ని శనివారం ఆమె ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఇక్కడ పార్సిళ్లు అందిస్తే నిర్ణిత ధర ప్రకారం ఫీజు తీసుకొని కోరుకున్న ప్రాంతాలకు ఇంటికి సరఫరా చేస్తారని తెలిపారు. హైదరాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వేగవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కార్గొ సేవలను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు.

ప్రజలుఆర్టీసీ అందిస్తున్న పార్సిల్ సేవలను వినియోగించు కోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో చెంగిచర్ల డిపో మేనేజర్ కె.కవిత, మున్సిపల్ వైఎస్చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్రావు, ఆర్టీసీ కార్గొ సిబ్బంది పల్లె అంజనేయులుగౌడ్, అభిమన్యగౌడ్, అజయ్కుమార్, నాయకులు మెట్టు కిషోర్గౌడ్, పల్లెసదాశివులుగౌడ్, పల్లె విజయ్గౌడ్, సంజయ్గౌడ్ పాల్గొన్నారు.